# తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్: హైదరాబాద్
# సమాచార పత్రం

గ్రూప్-I సర్వీసెస్ రిక్రూట్‌మెంట్‌కు సంబంధించి కొన్ని సోషల్ మీడియా ప్లాట్‌ఫారమ్‌లలో వ్యాప్తి చెందుతున్న/ప్రచురిస్తున్న కొన్ని తప్పుడు/తప్పుదోవ పట్టించే వార్తలను కమిషన్ తీవ్రంగా పరిగణించింది. ప్రచురించిన సమాచారం పూర్తిగా తప్పు మరియు నిరాధారమైనది. ఇటువంటి తప్పుదోవ పట్టించే సమాచారాన్ని వ్యాప్తి చేసే సోషల్ మీడియా ప్లాట్‌ఫారమ్‌పై పోలీసు కంప్లైంట్‌ను దాఖలు చేయడం జరిగినది. తప్పుడు సమాచారాన్ని ప్రచురించి ఈ రాజ్యాంగ సంస్థ ప్రతిష్టను దిగజార్చే విదంగా ప్రయత్నించి నందుకు మరియు గ్రూప్-I ఆశావహులలో అశాంతిని సృష్టించడానికి ప్రయత్నించినందుకు క్రిమినల్ పరువు నష్టం దావా వేయాలని కమిషన్ నిర్ణయించింది.

గ్రూప్- I ఫలితాలు మెరిట్ ప్రకారం, న్యాయమైన మరియు పారదర్శకంగా ప్రాసెస్ చేయబడుతున్నాయి. రిక్రూట్‌మెంట్‌లను నిష్పక్షపాతంగా మరియు పారదర్శకంగా నిర్వహించడానికి కమిషన్ ఎల్లప్పుడూ ప్రయత్నిస్తుంది కాబట్టి గ్రూప్- I అభ్యర్థులు ఇలాంటి తప్పుడు ప్రచారాలను నమ్మవద్దని సూచించడమైనది. గ్రూప్-I ఎంపిక ప్రక్రియ వేగవంతం చేయ బడినది. ఏ అభ్యర్థికి కూడా అన్యాయం జరగదని అభ్యర్థులకు భరోసా ఇస్తున్నామని కమిషన్ తెలియజేయడం జరుగుతున్నది. త్వరలో అభ్యర్థి లాగిన్‌లో పేపర్ వారీగా మార్కులను మరియు ప్రొవిజినల్ మార్కుల జాబితాను కమిషన్ వెబ్‌సైట్‌లో ప్రచురిస్తామని కమిషన్ తెలియజేయడం అయినది.

సం/-

తేదీ : **05-03-2025.**

**కార్యదర్శి** (FAC)